క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు న్యాయం



ఒంగోలు 48వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

ఒంగోలు సెంట్రల్: వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ శ్రేణులు ప్రచారం చేశారు. స్థానిక 48వ డివిజన్‌లోని అయ్యన్న రోడ్డులో మంగళవారం ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జిలు శేషిరెడ్డి, నరేంద్రరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు వీరభద్రరావు (వీరు), రాము మాధవ్, స్టీఫెన్, బాదులు, మధు, చిరంజీవి, నాగరాజు, అనిల్ తదితరులు పాల్గొని అన్ని వర్గాల ప్రజలు వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోని స్వాగతిస్తున్నారని తెలిపారు. వాస్తవానికి దగ్గరగా, పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడేలా మేనిఫెస్టో ఉందని చెప్పారు. ఒంగోలు ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

550 మందికి వైద్య పరీక్షలు



రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ వినీల

మద్దిపాడు: మండలంలోని ఇనమనమెళ్లూరులో ప్రభుత్వం నిర్వహించిన ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో మంగళవారం 550 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఇనమనమెళ్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వైద్య శిబిరంలో రోగులకు షుగర్, బీపీ పరీక్షలు చేయడంతో పాటు ఈసీజీ కూడా తీశారు. అవసరమైన వారికి మందులు అందించారు. అత్యధికంగా 200 మంది వరకూ కంటి పరీక్షలు చేశారు. వీరిలో చాలా మందికి కళ్లజోళ్లు రాయగా, అవసరమైన వారికి క్యాటరాక్ట్ ఆపరేషన్లు చేయించడానికి గుంటూరు శంకర నేత్రాలయకు పంపనున్నట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. కార్యక్రమంలో డాక్టర్ ఆనందమోహన్, డాక్టర్ జగదీష్, డాక్టర్ వినీల, సీహెచ్‌ఓ లలితమ్మ, సూపర్‌వైజర్ బాలకోటయ్య, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు. జ

పెన్షన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

ఒంగోలు రూరల్: మండలంలోని గ్రామాల్లో పెన్షన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తయినట్లు ఒంగోలు ఎంపీడీవో బండి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ వలంటీర్లు విధుల్లో లేని కారణంగా సచివాలయ సిబ్బందిచే పెన్షన్లు పంపిణీ చేసేందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. డీబీటీ పద్ధతి ద్వారా, డోర్ టూ డోర్ ద్వారా పెన్షన్లు పొందే లబ్ధిదారుల వివరాలను సచివాలయాల వారీగా తయారు చేసి ఆయా సచివాలయాల బోర్డుల్లో ఉంచినట్లు తెలిపారు. పెన్షన్ పొందే వారికి సహాయం కోసం ప్రతి గ్రామంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 30వ తేదీ అన్ని సచివాలయాలు ఆయా బ్యాంకుల నుంచి నగదు డ్రా చేసి రిపోర్టు చేసినట్లు తెలిపారు. కరవది సచివాలయంలో సచివాలయం-1 నుంచి 423 మందికి పెన్షన్లకు రూ.12,23,500 డ్రా చేసినట్లు తెలిపారు. సచివాలయం-2 నుంచి 343 మందికి రూ.10,18,000 డ్రా చేసినట్లు తెలిపారు. సచివాలయం-1లో 296 మంది, సచివాలయం-2లో 238 మంది బ్యాంకుకు వెళ్లి పెన్షన్లు పొందాల్సి ఉంటుందన్నారు. సచివాలయం-1లో 127 మంది, సచివాలయం-2లో 105 మందికి సచివాలయ సిబ్బంది వారి గృహాలకు వెళ్లి పెన్షన్ అందిస్తారని తెలిపారు.

టెన్నిస్‌లో గిద్దలూరు చిన్నారుల ప్రతిభ



టెన్నిస్ క్రీడాకారులను అభినందిస్తున్న నిర్వాహకులు

గిద్దలూరు రూరల్: నెట్‌నట్స్ ప్రొఫెషనల్ అకాడమి ఆధ్వర్యంలో కర్నూల్ జిల్లాలో 27, 28వ తేదీల్లో నిర్వహించిన రాయలసీమ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో గిద్దలూరు టెన్నిస్ కోర్టుకు చెందిన 8 సంవత్సరాల యశోదదేవి, 12 సంవత్సరాల విభాగంలో భావనాదేవి, బాలుర విభాగంలో సయ్యద్ సాహిల్‌లు ప్రతిభ చూపి ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా వారికి మంగళవారం స్థానిక క్లబ్ రోడ్డులోని టెన్నిస్ కోర్టు ఆవరణలో జిల్లా లాన్ టెన్నిస్ అసోసియేషన్ డాక్టర్ జీకే మోహన్‌రెడ్డి అభినందించారు. టెన్నిస్ క్రీడలో గిద్దలూరు ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సీహెచ్ రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి జీవీ రాఘవులు, టెన్నిస్ కోచ్ మురళీమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

అక్కచెల్లెమ్మలు ఆశీర్వదించండి

- వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి మేరుగు నాగార్జున



మహిళలతో మాట్లాడుతున్న మంత్రి మేరుగు నాగార్జున, వైఎస్సార్ సీపీ నాయకులు

మద్దిపాడు: అక్కచెల్లెమ్మలందరూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి మళ్లీ సీఎంను చేసుకోవాలని, అందుకోసం వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న తనను భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి మేరుగు నాగార్జున కోరారు. మద్దిపాడు మండలంలోని ఇనమనమెళ్లూరు ఎంపీసీ నగర్‌లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పథకం మహిళలకు వర్తించేలా, తద్వారా ఆయా కుటుంబాలకు లబ్ధి చేకూర్చేలా ముఖ్యమంత్రి తీసుకున్న చర్యలకు ప్రతి మహిళా మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని కోరారు. మహిళా సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మాత్రమే అని అన్నారు. మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వడంతో పాటు రాజకీయంగా కూడా వారికి పెద్ద పీట వేసిన వ్యక్తి జగనన్న అన్నారు. మహిళా సంక్షేమం కోసం ఆయన తీవ్రంగా శ్రమిస్తున్నారని, దిశ చట్టాన్ని తీసుకొచ్చి మహిళలకు రక్షణ కల్పించారని గుర్తుచేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజలు చంద్రబాబు మోసపు మాటలు నమ్మవద్దని, పదవి కోసం మోసపూరిత మామీలిస్తూ మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. ప్రజలకు మేలు చేసిన జగన్‌ను గుర్తుంచుకుని వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని మంత్రి మేరుగు విజ్ఞప్తి చేశారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రి పదవిలో ఉండి ఒక్కటంటే ఒక్కటి కూడా ప్రజలకు చేసిన మేలు గురించి వివరించలేని చంద్రబాబు.. తాను చెప్పుకోవడానికి ఏమీలేక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిట్టడమే పనిగా పెట్టుకున్నాడని మండిపడ్డారు. ఆయనకు తోడు ఉత్త పుత్రుడు, మరో దత్తపుత్రుడు, ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలు, ఈనాడు, ఏబీఎన్, టీవీ 5 న్యూస్ చానళ్లు చంద్రబాబును ఎలాగైనా ముఖ్యమంత్రిని చేయాలని దిగజారి పనిచేస్తున్నాయని అన్నారు. బాబు తన పచ్చ పత్రికలతో రోజుకో విషపూరితమైన కథనాలు వండివారుస్తున్నాడని అన్నారు. ఎంత చేసినా టీడీపీ గ్రాఫ్ పడిపోతుండటంతో ఒకరకమైన విద్వేషం పెంచుకుని ముఖ్యమంత్రిపై దాడి చేయడానికి పచ్చమూకలను ఉసిగొల్పుతున్నాడని విమర్శించారు. 2019లో కేవలం 23 సీట్లకే టీడీపీని ప్రజలు పరిమితం చేసి ఒకమూలన కూర్చోబెట్టారని, 2024లో కూడా అదే రిపీట్ అవుతుందని మంత్రి ఎద్దేవా చేశారు. చంద్రబాబు వయసులో పెద్ద అయినా బుద్ధి అల్పంగా ఉందని, పెద్దమనిషి తీరుగా వ్యవహరిస్తే బాగుంటుందని హితవు పలికారు. పక్క రాష్ట్రంలో నివాసం ఈ రాష్ట్రంలో రాజకీయం చేయడం చంద్రబాబు నైజమన్నారు. ఆయనకు దత్తపుత్రుడు తోడయ్యాడని, ప్యాకేజీ స్టార్ అని అతని సొంత కార్యకర్తలే అంటున్నారంటే అతని పరిస్థితి ఏమిటో తెలుసుకోవాలని అన్నారు. ప్రజలు విజ్ఞత ఉన్నవారని, తమకు మేలు చేసిన వారికే ఓటు వేస్తారని తెలిపారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా నందిగం సురేష్‌ను ఫ్యాన్ గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి కోరారు. ముందుగా ఎంపీసీనగర్‌కు వెళ్లగానే కాలనీ వాసులు ఆయనకు పూలమాలలు, హారతులిచ్చి సాదరంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, ప్రధాన కార్యదర్శి, ఎంపీటీసీ వాకా కోటిరెడ్డి, నాయకులు గుడ్డపాతల రవి, తేళ్ల పుల్లారావు, అన్వేష్, పైనం ప్రభాకర్, గ్రామ నాయకులు గద్దె జాలయ్య, గ్రామ సర్పంచ్ ఏకుల ఏడుకొండలు, పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే బాలినేని సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరుతున్న సర్వేరెడ్డిపాలెం వాసులు

సర్వేరెడ్డిపాలెంలో టీడీపీకి షాక్



వైఎస్సార్ సీపీలో చేరుతున్న ముస్లిం నాయకుడు అలీమ్‌ను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బాలినేని

ఒంగోలు: ఒంగోలు మండలం సర్వేరెడ్డిపాలేనికి చెందిన 30 మంది టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. మాజీ కౌన్సిలర్ సుద్దపల్లి శిబాబు ఆధ్వర్యంలో మంగళవారం ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిని ఆయన నివాసంలో కలిసి వైఎస్సార్ సీపీ కండువాలు కప్పుకున్నారు. వైఎస్సార్ సీపీ గెలుపు కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని బాలినేని కోరారు. పార్టీలో చేరిన వారు మీడియాతో మాట్లాడుతూ వాసన్నతోనే ఒంగోలు అభివృద్ధి సాధ్యమని భావించి వైఎస్సార్ సీపీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, వైఎస్సార్ సీపీ నాయకులు పాటిబండ్ల సుల్తాన్‌బాషా, పాలేటి ప్రభుదాసు, పల్లెపాటి యువరాజు, పల్లెపాటి మస్తాన్, చెరుకూరి పరిపాలు, చెరుకూరి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన ముస్లిం నాయకుడు అలీమ్...

ఒంగోలు ఇస్లాంపేటకు చెందిన ముస్లిం నాయకుడు అలీమ్ మంగళవారం వైఎస్సార్ సీపీలో చేరారు. ఈయన ఇటీవల ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. అనంతరం నామినేషన్ ఉపసంహరించుకున్నారు. మంగళవారం బాలినేనిని ఆయన నివాసంలో కలుసుకుని వైఎస్సార్ సీపీలో చేరారు. బాలినేని స్వయంగా పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింల మనోభావాలకు పెద్ద పీట వేస్తున్నందుకు వైఎస్సార్ సీపీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం నాయకులు డాక్టర్ షాకీర్, వైఎస్సార్ టీయూసీ అగ్రి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కిరెడ్డి బ్రహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి 30 కుటుంబాలు



మైలవరంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరుతున్న వారిని ఆహ్వానిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున



కొత్తకోట నాయకులకు వైఎస్సార్ సీపీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

- పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన మంత్రి మేరుగు నాగార్జున

చీమకుర్తి రూరల్ (చీమకుర్తి): చీమకుర్తి మండలంలోని పలు గ్రామాల్లో జోరుగా టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. పులికొండ గ్రామ టీడీపీ నాయకులు తాళ్లూరి రత్తయ్య, గుంటూరు మోషే, 5 కుటుంబాలు మంగళవారం టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరాయి. అదేవిధంగా మైలవరం గ్రామంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి అవదారి శ్రీను, 5 కుటుంబాలు చేరాయి. ఇలపావులూరు గ్రామంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి స్థానిక సంస్థలలో టీడీపీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేసిన గుంజి శ్రీను, గుంజి సుబ్బారావు, పులుసు సుబ్బారావు, వల్లెపు నరసింహారావు, 15 కుటుంబాలు చేరాయి. వారందరికీ వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి మేరుగు నాగార్జున వైఎస్సార్ సీపీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ప్రెసిడెంట్ పమిడి వెంకటేశ్వర్లు, చీమకుర్తి ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ రావి లక్ష్మయ్య, పులికొండ సర్పంచ్ మక్కెన రాజేంద్ర, మాజీ జెడ్పీటీసీ గంగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, చీదర్ల శేషు, పాల్గొన్నారు.

కొత్తకోటలో 10 కుటుంబాలు చేరిక...

నాగులుప్పలపాడు: మండలంలోని కొత్తకోట గ్రామానికి చెందిన 10 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరాయి. వారికి వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి మేరుగు నాగార్జున వైఎస్సార్ సీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వినోద్‌కుమార్, కొల్లూరి వెంకటేష్, పవన్, కాకర్ల శేషు, రమేష్‌బాబు, రవీంద్ర, కుంచాల అశోక్‌బాబు, హరిబాబు తదితర కుటుంబాలు ఉన్నాయి. ఎన్నికల్లో పార్టీ విజయానికి కష్టపడి పని చేయాలని మేరుగు నాగార్జున వారికి సూచించారు.

కరవదిలో వైఎస్సార్ సీపీలోకి చేరికలు...

ఒంగోలు రూరల్: కరవది సొసైటీ అధ్యక్షుడు వాకా కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కరవది గ్రామంలోని క్రిస్టియన్‌పేటకు చెందిన టీడీపీ నాయకులు మంగళవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వాకా కృష్ణారెడ్డితో పాటు ఒంగోలు ఎంపీపీ పల్లపోలు మల్లికార్జునరెడ్డి వైఎస్సార్ సీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఒంగోలు ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో గద్దల సుధీర్, రాఘవ, కనుమూరి నాగరాజు, శిగా కోటేశ్వరరావు, గద్దల సుబ్బయ్య, రాయపాటి రాంబాబు, రాయపాటి నరేష్, శిగా సంగీతరావు, కమలమ్మలకు చెందిన కుటుంబాలు ఉన్నాయి. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో తామంతా వివిధ పథకాల ద్వారా లబ్ధిపొందామన్నారు. టీడీపీపై నమ్మకం లేకుండా పోయిందన్నారు. అందుకే స్వచ్ఛందంగా టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరుతున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపు కోసం తమ శక్తివంచన లేకుండా కృషి చేస్తామని చెప్పారు.



ఇలపావులూరులో...



కరవదిలో వైఎస్సార్ సీపీలో చేరుతున్న వారిని ఆహ్వానిస్తున్న సొసైటీ చైర్మన్ వాకా కృష్ణారెడ్డి, ఎంపీపీ పల్లపోలు మల్లికార్జునరెడ్డి

జగనన్నతోనే సామాజిక న్యాయం



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వెంగళరావు, శాంతారావు

అల్లూరు (కొత్తపట్నం): దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొత్తపట్నం మండలం అల్లూరు గ్రామంలో బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద మంగళవారం సమావేశం నిర్వహించారు. ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు రూపొందించిన సామాజిక న్యాయం జగనన్నకే సాధ్యం కరపత్రాలు ఆవిష్కరించారు. అల్లూరు ఎంపీటీసీ సభ్యుడు మిట్నసల శాంతారావు చేతుల మీదుగా ఆవిష్కరించిన అనంతరం వెంగళరావు మాట్లాడుతూ అంబేడ్కర్ రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను కాపాడుకోవడానికి జగనన్న బలపరిచిన ఒంగోలు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సుదీర్ఘ పరిపాలనాధ్యక్షుడు, పేదల పాలిట పెన్నిధి, విశాల హృదయం కలిగిన బాలినేని గెలిపించుకుని మళ్లీ మంత్రిగా చూడాలని పిలుపునిచ్చారు. ఆయన మంత్రిగా ఉన్నప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేదలందరికీ సేవలందించడం చూశామన్నారు. మళ్లీ ఇటువంటి సేవలు అందించాలంటే మనమంతా బాలినేనిని గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంబేడ్కర్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

వేట విరామ సమయంలో పని కల్పించాలి



కొత్తపట్నంలో ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకుంటున్న డ్వామా పీడీ అర్జున్‌రావు

- ఎన్‌ఆర్‌ఈజీఎస్ పీడీ అర్జున్‌రావు

కొత్తపట్నం: చేపల వేట విరామ సమయంలో మత్స్యకారులు ఖాళీగా ఉంటారని, వారి కుటుంబాలకు రెండు నెలల పాటు తప్పనిసరిగా ఉపాధి పనులు కల్పించాలని డ్వామా పీడీ బి.అర్జున్‌రావు ఎన్‌ఆర్‌ఈజీఎస్ అధికారులను ఆదేశించారు. మండలంలో జరుగుతున్న ఉపాధి పనులను మంగళవారం ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. మోటుమాల, పాదర్తి, కె.పల్లెపాలెం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. ప్రస్తుతం సముద్రంలో వేట నిషేధం ఉన్నందున మత్స్యకారుల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా ప్రతి ఒక్క కుటుంబానికి తప్పనిసరిగా ఉపాధి పని కల్పించాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పనిచేయించి వేతనం రూ.300కు తగ్గకుండా వచ్చేలా వారికి అవగాహన కల్పించాలని ఏపీవో, ఈసీ సిబ్బందిని ఆదేశించారు. పని ప్రదేశంలో టెంట్లు వేసి నీడ కల్పించాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మస్టర్ల విషయంలో అవకతవకలు జరిగితే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మోటుమాల గ్రామంలో హార్టీకల్చర్ కింద ఇచ్చిన మామిడి తోటలను పరిశీలించారు. మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుని కాయలు కాయడం చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ నర్సరీని తనిఖీ చేసి అక్కడి కూలీలతో మాట్లాడి మొక్కల వివరాలడిగి తెలుసుకున్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద ఈ ఏడాది ప్లాంటేషన్ వర్క్‌కి సంబంధించి అవసరమైన మొక్కలు సరఫరా చేయాలని ఆదేశించారు. కొత్తపట్నంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. పీడీ వెంట అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పాలేటి వెంకటస్వామి, డ్వామా ప్లాంటేషన్ అధికారి వి.సంజీవరావు, ఏపీవో రత్నజ్యోత్స్న, ఈసీ పి.చంద్రశేఖర్, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు పాల్గొన్నారు.

అంబేడ్కర్ స్ఫూర్తితో పేదలకు సేవలందిస్తాం



యరజర్లలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బాలినేని శ్రీకావ్య



కొప్పోలులో నూతన వధూవరులకు ఆశీసులు అందజేసి ఓట్లు అభ్యర్థిస్తున్న బాలినేని శచీదేవి

- ఎన్నికల ప్రచారంలో బాలినేని శచీదేవి

ఒంగోలు అర్బన్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేద, బడుగు, బలహీనవర్గాలకు సేవలందించిందని ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి బాలినేని శచీదేవి అన్నారు. మంగళవారం స్థానిక 30వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బాలినేనిని గెలిపించాలని కోరారు. బాలినేని పోరాడి మరీ పేదలకు ఇళ్ల స్థలాలు అందజేసిన విషయాన్ని వివరించారు. పేదలకు 'పట్టా'భిషేకం చేశారని తెలిపారు. బాలినేనిని ఆరోసారి గెలిపించాలని, నగరాన్ని అభివృద్ధి చేయడం బాలినేనికే సాధ్యమని అన్నారు. అన్నివర్గాల ప్రజలకు పలు సంక్షేమ పథకాలను ఇంటింటికి అందించిన వైఎస్సార్ సీపీ గెలిస్తేనే ఆ పథకాలు కొనసాగుతాయని తెలిపారు. ఎవరు ఏది అడిగినా కాదనకుండా సాయమందించే వ్యక్తి బాలినేని అని, ఆయనకు ప్రజలంతా మద్దతుగా ఉండాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. శచీదేవికి 30వ డివిజన్ కార్పొరేటర్ చంద్రకళ, ఇతర నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం నగర అధ్యక్షుడు కాకుమాను సునీల్‌రాజ్, నాయకులు నత్తల భీమేష్, యనమదల స్వరూప్, గొట్టిపాటి భాస్కర్, కంకణాల చంద్రశేఖర్, శిఖామణి, కొమ్మలపాటి రవి, చిరంజీవి, రామారావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

9, 10 డివిజన్లలో...

ఒంగోలు: స్థానిక పదో డివిజన్ ఎస్సీకాలనీల్లో బాలినేని శచీదేవి మంగళవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన లభించింది. మహిళలతో మమేకం-స్త్రీశక్తితో శచీదేవి కార్యక్రమంలో భాగంగా ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటివద్దకు వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు. మీకు మంచి జరిగితేనే ఓటు వేయమని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెబుతున్నారని పథకాల ద్వారా లబ్ధిపొందిన వారంతా ఆయనకు అండగా ఉండాలని కోరారు. ముందుగా 9వ డివిజన్‌లోని ఎన్టీఆర్ కాలనీలో కూడా శచీదేవి పర్యటించి బాలినేని, చెవిరెడ్డిని గెలిపించాలని కోరారు.



30వ డివిజన్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బాలినేని శచీదేవి

యరజర్ల గ్రామంలో శ్రీకావ్య ప్రచారం...

ఒంగోలు మండలంలోని యరజర్లలో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కోడలు శ్రీకావ్య మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు, వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి వైఎస్సార్ సీపీ పథకాల గురించి వివరించారు. వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు.

పేదలకు సేవ చేయడం అదృష్టం



భగవాన్ నాయక్ దంపతులను సన్మానిస్తున్న జీజీహెచ్ అధికారులు, వైద్యులు

- ఉద్యోగ విరమణ సభలో జీజీహెచ్ సూపరింటెండెంట్ భగవాన్ నాయక్

ఒంగోలు టౌన్: వైద్యుడిగా, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా నిరుపేదలకు వైద్య సేవలు చేసే అవకాశం లభించడం తన అదృష్టంగా భావిస్తున్నానని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ భగవాన్ నాయక్ అన్నారు. మంగళవారం ఉద్యోగ విరమణ చేసిన ఆయనను వైద్యశాల ఆడిటోరియంలో ఘనంగా సన్మానించారు. వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు అధ్యక్షత వహించిన వీడ్కోలు సభలో భగవాన్ నాయక్ ప్రసంగిస్తూ... వైద్యుడికి విశ్రాంతి అనేది ఉండదని, చివరి నిముషం వరకు ప్రజలకు వైద్య సేవలు అందిస్తానని చెప్పారు. సర్జన్‌గా ఎన్నో క్లిష్టమైన ఆపరేషన్లను విజయవంతంగా చేయడం జీవితంలో మరిచిపోలేనని చెప్పారు. సుదీర్ఘకాలం వైద్యుడిగా పనిచేసిన తనకు సూపరింటెండెంట్‌గా పనిచేయడం కొత్త అనుభవాన్ని ఇచ్చిందన్నారు. ఎంతటి సమస్యనైనా చిరునవ్వుతో ఎదుర్కోవడం భగవాన్ నాయక్ గొప్పదనానికి నిదర్శనమని కళాశాల ప్రిన్సిపాల్ ఏడుకొండలు చెప్పారు. పలువురు హెచ్‌ఓడీలు భగవాన్ నాయక్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని అభినందనలతో ముంచెత్తారు. అనంతరం డా.భగవాన్ నాయక్ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నూతన సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గాదేవి, సీఎస్‌ఆర్ఎంఓ హనుమంతరావు, డిప్యూటీ సూపరింటెండెంట్ బాలాజీ నాయక్, ఏఆర్ఎంఓ అనిల్, తిరుమలరావు, విజయశ్రీ, చైతన్య, సుధాకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.